# ఈశ్వరీ నీయందు నాకు విశ్వాసమునిమ్ము

ఈశ్వరీ నీయందు నాకు విశ్వాసమునిమ్ము
మానక నీపద ధ్యానమిమ్ము
సత్యమ్ము తప్పక చరియించనిమ్ము
విషయాది వాంఛలు నన్ను వీడనిమ్ము
ఈ దేహమస్థిరమని తెలియనిమ్ము (2X)

జగము మిధ్యయటంచు బాయగానిమ్ము
నా కనులారా నీ రూపము గాంచనిమ్ము (2X)

నా బుద్ధియంతయు నీయందు పొందనిమ్ము
నా చెడుగుణంబులు శీఘ్రంబుగ చెండనిమ్ము
మంచి మార్గముననే నన్ను మనుగనిమ్ము
సర్వభక్తకోటికి, మోక్షపదవినేనిమ్ము (2X)

దిక్కులు పిఠారిల్లి తారలోకంబులు గప్ప
ప్రళయవాయువులు సుడులు పుట్టవచ్చు
హంసేంద్రతారలు ఆకాశంబిడనాడి పుడమిపై ఒక వేళకూలవచ్చు
సురరాజుతో కూడ సురలోకమంతయు మచ్చులేక మంటమండవచ్చు
బ్రహ్మాండమంతయు బడబాగ్నిచేత మచ్చులేక మంటమండవచ్చు
బ్రహ్మ మతిపోయి సృష్టినే మానవచ్చు
శివుడు అగ్నిని చల్లారజేయవచ్చు
కాని మాదు దైవమైన నీవు, మమ్ము,
చేటులేకుండ చేర్చుతల్లి, మోక్షపురము!
చేటులేకుండ మమ్ము చేర్చుతల్లి, మోక్షపురము!